క్లుప్తంగా

పిల్లలను బడుల్లో చేర్పించాలి



పెదబయలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

పెదబయలు: మండల కేంద్రంలో 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ అచ్యుతరామయ్య మాట్లాడుతూ బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, మెరుగైన బోధన తదితర, ఉచిత విద్య తదితరు విషయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

మేకలకు టీకాలు



గర్రిగుడ్డిలోని మేకలకు టీకాలు వేస్తున్న సిబ్బంది

అనంతగిరి: వర్షాకాలంలో పశువులకు రోగాలు ప్రబలే అవకాశాలున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి సందీప్ చెప్పారు. మండలంలోని వేంగడ, కొండిబ పంచాయతీల్లోని గుమ్మంగిపాడు, గర్రిగుడ్డి గ్రామాల్లో సోమవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. 65 మేకలకు టీకాలు వేసినట్టు డాక్టర్ సందీప్ చెప్పారు. పశు వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పశువులు వ్యాధుల బారినపడితే సమాచారం అందిస్తే శిబిరాలు ద్వారా వైద్య సేవలందిస్తామన్నారు. సిబ్బంది నవీన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతుకు వినతి



ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అభిషేక్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

అరకులోయ రూరల్: మండలంలోని మాదల పంచాయతీలో తోటవలస జంక్షన్ నుంచి దాబుగుడ వరకు ఉన్న రహదారికి మరమ్మతు చేయాలని కోరుతూ సోమవారం మండల ట్రైబల్ వెల్ఫేర్ జేఈ అభిషేక్‌కు స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రమేష్, శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ రహదారి పనులు అసంపూర్తిగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. రహదారి సక్రమంగా లేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. ఈ మేరకు రహదారికి మరమ్మతు చేయాలని వినతిలో కోరారు. ప్రసాద్, రమేష్, దినేష్, కొములు, గెన్ను, భగత్‌రాం తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

అడ్డతీగల: అడ్డతీగలలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వి.రంగారావు తెలిపారు. మండల వ్యాప్తంగా 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకూ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు జూన్ 19 నుంచి జులై 8వ తేదీ వరకూ గ్రామాల్లో పనులను తనిఖీ చేసి గ్రామసభలు నిర్వహించి తయారు చేసిన నివేదికలను ఈ ప్రజావేదికలో ప్రవేశపెడతారన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావేదిక నిర్వహిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి కూలీలు ప్రజావేదికకు హాజరుకావాలన్నారు.

150 మందికి కంటి పరీక్షలు

రాజవొమ్మంగి: జడ్డంగి సచివాలయంలో సోమవారం గౌతమి నేత్రాలయం / కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందికి పరీక్షలు చేసి, వారిలో 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. మరో 40 మందికి కళ్లద్దాలు అవసరమున్నట్టు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్లు జయరావు, ఉమామహేశ్వరి, సిబ్బంది మహేశ్వరి, అనిల్, స్థానిక నాయకులు తాతారావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు



సీహెచ్‌సీలో రోగికి రొట్టెను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



జి.మాడుగులలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

బడుగుల ఆశాజ్యోతి వైఎస్సార్

- ఘనంగా మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



డుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ జానకమ్మ, నేతలు



చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నేతలు



పెదబయలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సాక్షి,పాడేరు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను జిల్లాలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు దుస్తులు, చీరలు, రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు, పండ్లు అందజేశారు. వాడవాడలా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతరత్రా ప్రముఖులు మాట్లాడుతూ బడుగుల ఆశా జ్యోతి వైఎస్సార్ అని కొనియాడారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా అభివర్ణించారు. బడుగు, బలహీన వర్గాలతో అందరినీ ఆదుకున్న మహానేత వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించి ప్రాణదాతగా నిలిచారని, వైద్యులకు మహానేత సేవలు ఆదర్శనీయమన్నారు. రాజన్న ఆశయ సాధన లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల, పేదల పక్షపాతిగా నిలిచి ఐదేళ్లు పాలన అందించారన్నారు. పాడేరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ లకే రామకృష్ణపాత్రుడు,కాడెలి సర్పంచ్ బసవన్నదొర,జిల్లా పార్టీ సభ్యుడు దశమూర్తి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పనుపుల సత్యనారాయణ,సుదర్శన్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రతి పేదవాడికి ఇళ్లు, వైద్యం, ఉచిత విద్య తదితర సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమన్నారు. వైఎస్ ఎంపీపీ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మత్స్యకొండం నాయుడు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి ,రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ కూడా సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్ రమణ, పార్టీ ఎగ్జిక్యూటివ్ నంబర్ రామకృష్ణ, నాయకులు మత్స్యరాజు, దేముళ్లనాయుడు, చిట్టిబాబు, నీలమ్మ, వేణు,సూర్యప్రకాష్, బంగార్రాజు, మన్మధరావ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ శెట్టినీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ గంగన్నదొర, ఆనంద్, సూర్యనారాయణ, మధుసూదన్, డానియేలు, సర్పంచ్లు సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ (అరకులోయటౌన్): మండల కేంద్రంలో జరిగిన వేడుకలో జెడ్పీటీసీ చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేష్ , వైస్ ఎంపీపీలు లలితా, ఆనంద్ ఎంపీటీసీలు పరశురాం, తుంనాథ్, సర్పంచ్‌లు వెంకటరావు, నాగేశ్వరరావు, నేతలు శాంతి, సింహాచలం, కృష్ణారావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ కూడా రాజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు చినసత్యం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి, సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ, లక్ష్మయ్య, ఎంపీటీసీ భీమ లింగేశ్వరరావు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, సర్పంచ్ సుభద్ర, నాయకులు గిరిప్రసాద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, సర్పంచ్‌లు పొట్టిక శ్రీను, కోడా రాజుబాబు, దోని బాబ్జీ, నేతలు నాగమణి, సత్యనారాయణ, సుధాకర్, గజ్జయ్యదొర, జె.రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, వంశీ కుంజం, మంగమ్మ, సర్పంచ్ మంగా బొజ్జయ్య, మండల కన్వీనర్ రామన్నదొర, నేతలు రూతూ, కారుకోడి పూజ, రామకృష్ణదొర, చితుకులయ్యరెడ్డి, తమ్మన్నకుమార్, వేము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: దేవీపట్నంలో జరిగిన వేడుకలో నేతలు బాబ్జి, సత్యనారాయణ, పెద్దబ్బాయిదొర, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జరిగిన వేడుకలో పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, ఎంపీపీ సార్ల లలితకుమారి, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, కో ఆప్షన్ సభ్యుడుధర్మరాజు, ఉప సర్పంచ్ వీరబాబు, నేతలు అనిల్‌ప్రసాద్, గంగరాజు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవుల మరియాదాస్, గుజ్జా బాబు, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, చిలకం హరనాథ్, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శిభరతమూర్తి, మోహన్‌రావు, సాయి, సర్పంచ్‌లు కారం పార్వతి, సున్నం అభిరామ్, కట్టంలక్ష్మి, వైఎస్ సర్పంచ్ శామంతుల వెంకన్న పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన వేడుకలో ఏపీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన వేడుకలో జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్‌అలీ, మండల పార్టీ కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ, రాంప్రసాద్, దారయ్య, జిక్రియా, రాజు, పాదయ్య, నాగరాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన వేడుకలో పార్టీ మండల ఇన్‌చార్జి సీహెచ్.రఘునాథ్, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు కె.రామతులసి, కె.గంగాదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ సిద్ధార్థ, సర్పంచులు కుంజం లక్ష్మి, ఎస్.కామరాజు, నాయకులు చిన్నాలు, ఏడుకొండలు, ఏసు, శ్రీను, కొండబాబు. దుర్గ, ప్రసాద్, బాబి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో మండల కన్వీనర్ తానికొండ వాసు, సర్పంచ్‌లు ఇంగిలపు బేబి,బుద్దా ఆదినారాయణ, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, నేతలు రేవతి, రాంబాబు, సత్యప్రసాద్, చిననాగయ్య, వెంకట్, శివ, సుదయ్య, శ్రీనివాసరెడ్డి, జయచంద్రారెడ్డి, వీరారెడ్డి, నాగేశ్వరరావు, రాంప్రసాద్, కుమార్, అప్పలరెడ్డి, పాపారావు తదితరులున్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు బచ్చలి చిన్నమ్ములు, ముత్యాల సూకరాజు, పల్లాల బాలురెడ్డి, నాయకులు సూకరాజు, నారాయణరావు, అబ్బాయిరెడ్డి, కనకరాజు, తమ్మిరెడ్డి, బలిరెడ్డి తాతబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని జరిగిన వేడుకలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, నేతలు గంగులు, విజయలక్ష్మి, సర్పంచ్‌లు పిట్టా రామారావు, సోడె నరసమ్మ, శారద, సత్యనారాయణ, మురళి, బాలు, కాంతారావు, జయరాజ్, నరేష్ ,కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని జరిగిన వేడుకలో అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, మాజీ ఎంపీపీలు బాలంనాయుడు, సూర్యనారాయణ, ఉమామహేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీలు గంగాభవాని, సూర్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురేష్‌కుమార్, సర్పంచ్‌లు కృష్ణా రావు, రవిశంకర్, నాయకులు సూరయ్య, కొండబాబు, సింహాచలం, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో పార్టీ అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యాంలో జరిగిన వేడుకలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, స్థానిక పార్టీ నాయకులతో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీలు వెంగళరావు, శారద , కో-ఆప్షన్ సభ్యులు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఎంపీటీసీ సభ్యురాలు కనిగిరి గంగదుర్గ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, మిరియాల గణలక్ష్మి, అడ్డతీగల జెడ్పీటీసీ సభ్యుడు వీర్రాజు, నాయకులు జాన్‌బాబు, కుశరాజు, ముసలయ్య, రాజుబాబు, వెంకటరమణ, ఆత్మారాం, సురేష్, దుర్గాప్రసాద్, రవి, కామేష్, వీరబాబు, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: పొల్లూరులో జరిగిన వేడుకలో సర్పంచ్ సీత, ఉప సర్పంచ్ మీనా సుజాత, నాయకులు శివ రామకృష్ణ,త్రిమూర్తులు,రాజా పాల్గొన్నారు.



గురుపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



జీకే వీధిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు



కంఠారంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు,కార్యకర్తలు



అనంతగిరిలోని మహానేతకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ నీలవేణి, స్వామి, తదితరులు



రంపచోడవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు



మోతుగూడెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు



చింతూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



దేవీపట్నంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



మారేడుమిల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



కూనవరంలో వైఎస్సార్ విగ్రం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



అడ్డతీగలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు



గంగవరంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నందిగామలో వైఎస్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకుడు వాసు తదితరులు



చవిటిదిబ్బలులోని వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు



రేఖపల్లి పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు అందిస్తున్న నాయకులు



హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పార్టీ మరింత బలోపేతానికి కృషి

చింతూరు: ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ మరింత పటిష్టత కోసం పాటు పడతామని చింతూరు మండల వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ సమావేశం సోమవారం చింతూరులో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తమ ప్రాణమున్నంతవరకు వైవైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని, నేటికీ పార్టీకి గ్రామాల్లో బలమైన క్యాడర్ తమదేనని వారు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మరింత పటిష్టత కోసం కిందిస్థాయి నాయకులతో సహా అందరూ కృషి చేయాలని తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూత్ కన్వీనర్ రాజు, ఎస్టీ సెల్ కన్వీనర్ పొదయ్య, బీసీ సెల్ కన్వీనర్ త్రిమూర్తులు, కోట్ల కృష్ణ, బాబూరావు, జయరాజు, రాంబాబు, పాపారావు, శ్రీను, శివరామకృష్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి

సమస్యల పరిష్కారానికి కృషి



కుళాయిలను ప్రారంభిస్తున్న సర్పంచ్ లలిత, నాయకులు

చింతపల్లిరూరల్: చౌడుపల్లి పంచాయతీ టేకులవీధి గ్రామంలో రూ.3.5 లక్షలతో నిర్మించిన కుళాయిలను సర్పంచ్ గెమ్మెలి లలిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టేకులవీధిలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పంచాయతీ నిధులతో ట్యాంకు, పైప్‌లైన్, కుళాయి వేసినట్టు చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైస్ సర్పంచ్ రాజేష్, వార్డు సభ్యులు కరుణనీధి, కార్తీక్, లక్ష్మి, పంచాయతీ కన్వీనర్ రాజారావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ

గంగవరం: వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి దిండి నాగ మహేష్ (బాబి)ని నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల మహేష్ తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మహేష్‌ను పార్టీ మండల ఇన్‌చార్జి రఘునాథ్, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం , వైస్ ఎంపీటీసీలు గంగాదేవి, రామతులసి, సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, నేతలు వెంకటేశ్వరరావు, రాంబాబు, ఏడుకొండలు తదితరులు కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వీఆర్వో మృతికి సంతాపం

రంపచోడవరం: స్థానిక వీఆర్వో గణపతిరెడ్డి అకాల మరణానికి రంపచోడవరం రెవెన్యూ ఉద్యోగులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. వీఆర్వో గణపతిరెడ్డి గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే.

42 మందికి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి: మండలంలోని చెరకుంపాలెంలో సోమవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 42 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారి యామిని ప్రియ తెలిపారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలు చేశామన్నారు. 104 డీఈఓ శ్రీనివాస్, ఆశ ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి



వంటకాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

గూడెంకొత్తవీధి: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరచాలని గూడెంకొత్తవీధి ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు అన్నారు.మండల సహాయ గిరిజన సంక్షేమాధికారి జయనాగలక్ష్మితో కలిసి ఆయన సోమవారం మండల కేంద్రంలోని పలు పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేశారు. బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా కేజీబీవీని సందర్శించి, విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన వంటలను అధికారులు పరిశీలించారు. మెనూ అమలు, ఆహర నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈవోపీఆర్డీ పాపారావు, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి



నియామకపత్రాలు అందిస్తున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: మినీ అంగన్వాడీ వర్కర్, ఆయాలుగా ఎంపికైన ముగ్గురికి సోమవారం సీడీపీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బడుగు రమేష్ నియామక పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మెరుగైన సేవలందించాలని కోరారు. గతంలో ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. భీమవరం మినీ అంగన్వాడీ కార్యకర్త, మర్రిపాలెం కేంద్రానికి హెల్పర్, ఆర్.దొడ్డవరంనకు హెల్పర్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇచ్చారు. సీడీపీవో విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.